క్లుప్తంగా

విద్యార్థినులకు కంటి అద్దాల పంపిణీ



విద్యార్థినులకు కంటి అద్దాలను అందిస్తున్న అధికారులు

కర్నూలు(అర్బన్): నగర శివారుల్లోని దిన్నెదేవర పాడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులంలోని 79 మంది విద్యార్థినులకు ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేసినట్లు ఏపీఎస్‌డబ్ల్యూఆర్ ఈఐఎస్ జిల్లా కో–ఆర్డినేటర్ డాక్టర్ ఐ.శ్రీదేవి తెలిపారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్య క్రమంలో డీసీఓ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు 5 – 18 సంవత్సరాల వయస్సు ఉన్న పాఠశాల విద్యార్థులకు గత ఏడాది ఆగస్టు నుంచి డిసెంబర్ వరకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. జిల్లాలో మొత్తం 1,26,412 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు చేయగా ఇందులో 3,700 మంది విద్యా ర్థులకు దృష్టి లోపాలు ఉన్నట్లు గుర్తించార న్నారు. ఈ నేపథ్యంలోనే దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు జాతీయ అంధత్వ నివారణ సంస్థ ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేస్తోంద న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ నాగప్రసాద్, నన్నూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్.నాగరాజు, గురుకులం ప్రిన్సి పాల్ నిర్మల, ఎంఈఓ వినోద్‌కుమార్, సర్పంచు మాధవస్వామి, ఆప్తమాలిక్ ఆఫీసర్లు పి.మహే శ్వరరెడ్డి, పి.పరమేశ్వరరెడ్డి హాజరయ్యారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి



జూమ్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మెప్మా పీడీ, టీపీఓ, ఎస్‌హెచ్‌జీ గ్రూపు మహిళలు

కర్నూలు (టౌన్): మెప్మా ఆధ్వర్యంలో జీవనో పాధులు కల్పించి మహిళలను ఆర్థికంగా అభి వృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్ తెలిపారు. నగరపా లక నూతన కౌన్సిల్ హాలులో జూమ్ కాన్ఫ రెన్స్ ద్వారా జిల్లా మహిళా సమాఖ్యాల ప్రతిని ధులు, పట్టణ సమాఖ్య ప్రతినిధులు, ఆర్‌పీ లకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. మిషన్ డైరెక్టర్ మాట్లాడుతూ.. కార్పొరేషన్ రుణాల్లో మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. వచ్చే నెల 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒకే రోజు లక్ష ఉత్పత్తులకు పైగా అమ్మకాలు చేపట్టడం ద్వారా రూ.కోటి ఆదాయం మహిళలకు వచ్చేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. కార్యక్రమంలో మెప్మా పీడీ నాగశివలీల, టీపీఓ వెంకట లక్ష్మీ,, సీటీ మిషన్ మేనేజర్ భాస్కర్‌రెడ్డి, టీఎంసీ, సుధా కర్, భారతి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌యూ రిజిస్ట్రార్ నియామకంపై ఆరోపణలు

- వివరణ ఇవ్వాలని ఆర్‌యూ వీసీ, వైవీయూ రిజిస్ట్రార్‌కు ఉన్నత విద్యామండలి ఆదేశం


కర్నూలు కల్చరల్: రాయలసీమ యూనివ ర్సిటీ రిజిస్ట్రార్‌గా బోయ విజయకుమార్‌నా యుడు నియామకం ఏపీ యూనివర్సిటీల చట్టంకు విరుద్ధంగా జరిగినట్లు రాష్ట్ర ఉన్నత విద్యామండలికి ఆరోపణలు రావడంతో వివ రణ ఇవ్వాలని రాయలసీమ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్, యోగి వేమన యూనివర్సిటీ రిజిస్ట్రార్లను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్య దర్శి టి.వి.కృష్ణమూర్తి శుక్రవారం ఆదేశాలను జారీ చేశారు. రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ బోయ విజయ్‌కుమార్ నాయుడు నియామకం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఆమోదంతో జరిగిందా లేదా, ప్రభుత్వ లేఖ నంబర్ 2098852/యూఈ/ఎ1/2023,తేదీ: 16.11.2023లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఆయనను డిప్యుటేషన్‌పై తీసుకున్నం దుకు విశ్వవిద్యాలయం ప్రభుత్వ ఆమోదాన్ని పొందిందా, యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ బోయ విజయ్‌కుమార్ నాయుడును ఏపీ యూనివర్సిటీల చట్టం, ప్రభుత్వ ఉత్తర్వు లకు విరుద్ధంగా ఎలా రిలీవ్ చేసిందనే అంశా లపై వివరణ కోరింది.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

కల్లూరు: ప్రజలందరూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని ఆర్‌బీఐ ఏజీఎం అభిషేక్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామచం ద్రరావు సూచించారు. శుక్రవారం తడకనపల్లె గ్రామంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్టు డైరెక్టర్ ఆంజనేయులు, మేనేజర్ అశోక్‌కుమార్ పర్యవేక్షణలో గ్రామస్థా యిలో బ్యాంకింగ్ సేవలు, పర్యవేక్షణలో భాగంగా క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సం దర్భంగా ఆర్‌బీఐ ఏజీఎం మాట్లాడుతూ.. సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండా లన్నారు. కేవైసీ, పిన్ నంబర్లు, ఓటీపీ లాంటి వివరాలను ఇతరులకు చెప్పరాదన్నారు. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ.. చిన్న తనం నుంచే బడ్జెట్‌పై, ఆర్థిక ప్రణాళికపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పొదుపు సం ఘాల మహిళలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగా హన కల్పించారు. బ్యాంకులు అందిస్తున్న బీమా గురించి పూర్తి అవగాహన కలిగిఉండాల న్నారు. పీఎంఎస్‌బీవై, పీఎంజేజేబీవై పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీఎఫ్‌ఎల్ కౌన్సిలర్లు జగదీష్, రమేష్, బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ హనుమయ్య, సర్పంచ్ సహేరాబీ తదితరులు పాల్గొన్నారు.

తలరాత మార్చే చేతిరాత !

- అందమైన దస్తూరితో భవిష్యత్తుకు బంగారుబాట
- త్వరలో ప్రారంభం కానున్న 10వ తరగతి, ఇంటర్ పరీక్షలు
- మంచి చేతి రాతతో మార్కుల స్కోరింగ్‌పై దృష్టి
- విద్యాసంస్థల్లో అందమైన చేతిరాతకు శిక్షణ



కర్నూలు కల్చరల్: ఇది పరీక్షల కాలం. పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు చక్కని చేతిరాత (దస్తూరీ) కీలకమైంది. జవాబు పత్రం మూల్యాం కనం చేసే వారి మనసును హత్తుకునేలా అందంగా చేతిరాత ఉండి అడిగిన ప్రశ్నకు సరైన సమాధానం రాస్తే ఫుల్ మార్కులు సాధించవచ్చు. ప్రస్తుతం 10వ తరగతి, ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలు దగ్గర పడుతుండటంతో విద్యార్థుల ధ్యాస అంతా చదువుపైనే ఉంది. ఇదే సమయంలో చదువుతో పాటు అందమైన చేతిరాతపై దృష్టి సారించాలని విద్యావేత్తలు సూచిస్తున్నారు. పరీక్షలప్పుడు విద్యా ర్థులు సహజంగా ఒత్తిడికి లోనవుతారు. పరీక్షలు రాసేటప్పుడు మొదట మెల్లగా, అందంగా రాస్తారు. క్రమక్రమంగా సమయం అయిపోతుం దనే తొందరలో చేతిరాతలో వేగం పెంచుతారు. అప్పుడు ముందు రాసినది బాగా ఉండి, చివరలో రాసినది అంత బాగా ఉండదు. అలా కాకుండా పరీక్ష రాసే మొదటి నుంచి చివరి వరకు ఒకటే చేతిరాత ఉంటే మనం ఆశించిన మార్కులు వస్తాయి. ఈ నేపథ్యంలో చేతి రాతను విద్యార్థులు నిర్లక్ష్యం చేయకూ డదని ఉపాధ్యాయులు సలహా ఇస్తున్నారు. మంచి చేతిరాత ద్వారా పొందిన మార్కులే రేపోమాపో ఉన్నత చదువుల సీట్లు, ఉద్యోగాలు పొందేందుకు వెయిటేజీ మార్కులుగా ఉపయోగప డతాయని, భవిష్యత్తు బంగారు మయం చేస్తాయని చెబుతున్నారు.

మార్చి నుంచి పబ్లిక్ పరీక్షలు

ఈ ఏడాది మార్చి 1వ తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. జిల్లా వ్యాప్తంగా 20 వేల మంది విద్యార్థులు ఇంటర్ ఫస్ట్ ఇయర్, 22 వేల మంది సెకండ్ ఇయర్ పరీక్షలు రాయనున్నారు. అలాగే మార్చి 17 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కాను న్నాయి. మొత్తం 39 వేల మంది విద్యార్థులు జిల్లాలో పరీక్షలు రాయను న్నారు.

అక్షరాలే లక్ష వరాలు



పబ్లిక్ పరీక్షలు ఏవైనా మంచి దస్తూరీతో జవా బులు రాస్తే స్కోరింగ్ చేయవచ్చు. పరీక్షలు రాసేటప్పుడు జవాబు పత్రంలో కొట్టివేతలు లేకుండా చూసుకోవాలి. చక్కని దస్తూరితో అన్ని జవాబులు రాసేందుకు ప్రయత్నించాలి. అక్ష రాలు దిద్దడం, కొట్టివేయడం వంటివి చేయొద్దు. రోజూ కొద్ది సేపు సాధన చేస్తే పరీక్షల్లో ఆందోళన లేకుండా సాఫీగా రాయొచ్చు. మంచి చేతిరా తను మార్కులు వేసేందుకు పరిగణలోకి తీసుకుంటారు. – బి.డి.సుధీర్ రాజు, డ్రాయింగ్ మాస్టర్, కర్నూలు

ఇలా రాయాలి

- జవాబు పత్రం పైభాగంలో అంగుళం స్థలం వదలాలి. ఎడమ వైపు అదే స్థాయిలో మార్జిన్ విడిచిపెట్టాలి. కుడివైపు అర అంగుళం ఖాళీ వదిలి రాయాలి.
- తెల్ల కాగితంపై సమాధానాలు రాయడం సాధన చేయాలి. పరీక్షలకు కొత్త పెన్నులు తీసుకె ళ్లక పోవడమే మంచిది. ఎందుకంటే అది బాగా రాయొచ్చు, రాయకపోవచ్చు.
- గణితానికి సంబంధించి అంకెలు, సంఖ్యలు సక్రమంగా రాయాలి.
- వ్యాకరణ దోషాలు లేకుండా జాగ్రత్తపడాలి.
- జవాబు రాయడం మొదలెట్టిన దగ్గర నుంచి చివరి వరకు సమాంతరంగా రాయాలి. పైకి ఒక లైను,కిందికి ఒక లైను వెళ్లకుండా చూసుకోవాలి.
- పదానికి పదానికి, వాక్యానికి వాక్యానికి మధ్య తగిన నిడివి పాటించాలి. పెన్నును గట్టిగా బిగపట్టి రాయవద్దు. ప్రశాంతంగా పెన్ను తేలి కగా పట్టుకుని రాయాలి.
- పేజీకి 16 నుంచి 20 లైన్లు మించి రాయకూడదు.

నేడు ఆకాశవాణి కిసాన్ దినోత్సవం

కర్నూలు (అగ్రికల్చర్): కర్నూలులోని ఆకాశవాణి రేడియో కేంద్రంలో కిసాన్ దినోత్సవం పెద్ద ఎత్తున జరుపుతున్నట్లు ఆకాశవాణి కర్నూలు కేంద్రం సహాయ సంచాలకులు దేవరభట్ల మురళి తెలి పారు. ఆకాశవాణి కొన్నేళ్లుగా రైతులకు అవసర మైన అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని, ఇం దులో భాగంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 15వ తేదీన రేడియో కిసాన్ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంచే విధంగా అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రైతు సాధికార సంస్థ, ఏపీ కమ్యూనిటీ న్యాచురల్ ఫార్మింగ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ లక్ష్మానా యక్ ముఖ్య అతిథిగా హాజరవుతారని, అదే విధం గా వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు నం ద్యాల ఆర్‌ఏఆర్‌ఎస్ శాస్త్రవేత్తలు పాల్గొననున్నారని వెల్లడించారు. రైతులు సద్వినియోగం చేసుకో వాలని సూచించారు.

నేడు త్యాగరాజ స్వామి ఆరాధన

కర్నూలు కల్చరల్: సూర్యకళా కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 4.30 గం టలకు సీక్యాంప్ టీజీవీ కళాక్షేత్రంలో త్యాగరాజ స్వామి ఆరాధన, కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు అకాడమీ అధ్యక్షులు సోమ శంక రయ్య తెలిపారు. ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ చంద్రశేఖర్, లలితా పీఠం పీఠాధిపతి మేడా సుబ్ర హ్మణ్యం, కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య అతిథులుగా హాజరు కానున్నట్లు వెల్లడించారు.

హౌస్ బిల్డింగ్ సొసైటీలో అక్రమాలు



మాట్లాడుతున్న సొసైటీ మాజీ నేతలు

కర్నూలు(అగ్రికల్చర్): 2005 నుంచి 2016 వరకు 4వ తరగతి ఉద్యోగుల కో–ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షుడిగా నారాయణ వ్యవహరించిన సమయంలోనే ప్లాట్‌ల అమ్మకాలు, రిజిస్ట్రేషన్‌లో అక్రమాలు జరిగాయని సొసైటీ మాజీ నేతలు పేర్కొన్నారు. మాజీ నేతలు నాగరాజు, బాలనరసిం హులు, గోపాలకృష్ణ, అబ్రహం తదితరులు శుక్ర వారం సాయంత్రం మాట్లాడుతూ.. నారాయణ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో జరిగిన అక్రమా లను తమ కార్యవర్గం సరిచేసేందుకు అన్ని విధాలా కృషి చేసి చాలావరకు విజయవంతం అయిందని పేర్కొన్నారు. కబ్జాదారులు, బ్లాక్ మెయిలర్స్ వంటి వారు మాత్రమే తమ సంఘంపై తప్పుడు ఆరో పణలు చేస్తున్నారని విమర్శించారు. సొసైటీ కార్యవ ర్గాన్ని అధికార యంత్రాంగం ఏకపక్షంగా, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, తమ వాదనను పరిగణ లోకి తీసుకోకుండా రద్దు చేయడం దారుణమ న్నారు. 2005 నుంచి 2016 వరకు సొసైటీ అధ్యక్షు డిగా వ్యవహరించిన నారాయణ 1200 ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేశారని, 102 ప్లాట్లు సొసైటీలో సభ్యులు కాని ప్రైవేటు వ్యక్తులకు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని వివరించారు. ఈ అక్రమాలను సరి చేస్తుంటే సహించలేక తమపై బురద జల్లు తున్నారని స్పష్టం చేశారు. కోర్టులో కేసులు ఉన్న ప్లాట్‌లకు సంబంధించి తమ కార్యవర్గం పోరాటం చేస్తుంటే కొందరు అక్రమార్కులు తమపై బురద చల్లుతున్నారని, వీరిపై కోర్టుల్లో కేసులు వేయడానికి వెనకాడమన్నారు. అఫీషియల్ కమిటీ నిష్పక్షపాతం గా విచారణ జరిపాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా సహకార అధికారి రామాంజనేయ లుకు వినతి పత్రం సమర్పించారు.

ఎస్టీ రిజర్వేషన్ సాధనకు ఉద్యమం



సంఘీభావం వ్యక్తం చేస్తున్న వీఆర్‌పీఎస్ నేతలు

కర్నూలు(అర్బన్): వాల్మీకుల ఎస్టీ రిజర్వేషన్ సాధనే ధ్యేయంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయనున్నట్లు వీఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు మొలగ వెల్లి రామాంజనేయులు, రాష్ట్ర కమిటీ నేతలు ఖాశీం నాయుడు, డాక్టర్ రాఘవేంద్ర, మురళీనాయుడు అన్నారు. శక్రవారం స్థానిక కార్యాలయంలో ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడు తూ.. ఎస్టీ రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందేలా కూటమి నేతలు కృషి చేయాలన్నారు. అలాగే రాష్ట్ర మంత్రివర్గంలో వాల్మీకులకు స్థానం కల్పించాలన్నారు. త్వరలో వీఆర్‌పీఎస్ ఆధ్వర్యం లో ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోగా కూటమి ప్రభుత్వం స్పందించకుంటే ఛలో కర్నూలు కార్యాక్రమానికి పిలుపునిచ్చి కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తామన్నారు. వీఆర్‌పీఎస్ పోరాట ఫలితంగానే 2017లో అప్పటి ప్రభుత్వం వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తిస్తూ అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి సిఫారసు చేయడం జరిగిం దన్నారు. ఎస్టీ రిజర్వేషన్ సాధించడమే వీఆర్‌పీఎస్ ఏకైక లక్ష్యమని, పార్టీలకు అతీతంగా వాల్మీకులం దరూ వీఆర్‌పీఎస్ ఉద్యమంలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. వీఆర్‌పీఎస్ నేతలు బోయ శ్రీరా ములు, నరసింహులు, శ్రీనివాసులు, శ్రీరామ్, పెద్దయ్య, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి కృషి



మాట్లాడుతున్న శాశ్వత లోక్ అదాలత్ జడ్జి వెంకటహరినాథ్

కర్నూలు (అగ్రికల్చర్): కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేసే కార్మికుల ఆరోగ్య పరి రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకటహరినాథ్ సూచించారు. శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, లయన్స్ క్లబ్ సభ్యుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు ఆధ్వ ర్యంలో మార్కెట్ యార్డులో కార్మికులు, రైతులు తది తరులకు కిమ్స్ డాక్టర్ల సహకారంతో వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మం దులు పంపిణీ చేశారు. బీపీ, షుగర్ వంటి పరీక్షలు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. కార్మికుల ఆరోగ్య పరిరక్షణతో పాటు దుమ్ము, ధూళిలో పనిచేయడం వల్ల కలిగే అనారోగ్య పరిస్థితులపై అవగాహన కల్పించారు. కార్మిక శాఖ అందిస్తున్న అన్ని రకాల సదుపాయాలను సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భం గా కార్మిక శాఖ ద్వారా హమాలీలకు ఈ–శ్రమ్ కార్డు లను పంపిణీ చేశారు. మార్కెట్ కమిటీ సెక్రటరీ విజ యలక్ష్మి, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సాంబశి వరావు, కిమ్స్ హాస్పిటల్ ఆర్థోపెడిక్ డాక్టర్ రవీంద్ర, కార్డియాలజిస్ట్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి మేనేజ్‌మెంట్ మీట్‌లో ప్రతిభ

కర్నూలు (సిటీ): ఎమ్మిగనూరు సెయింట్ జాన్స్ ఇంజినీరింగ్ కాలేజీలో నిర్వహించిన నేషనల్ లెవెల్ మేనేజ్‌మెంట్ మీట్‌లో జి.పుల్లయ్య కాలేజీ విద్యా ర్థులు ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు శుక్రవారం ఆ కాలేజీలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సి.శ్రీనివాసరావు, డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ జి.శశికుమార్, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ సి.నాగ గణేష్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. తమ కళాశాల విద్యార్థులు మీట్ ఫైనాన్స్ విభాగంలో మొదటి రెండు బహుమ తులు, బిజినెస్ క్విజ్ విభాగంలో మొదటి రెండు బహుమతులు, హెచ్‌ఆర్ విభాగంలో రెండో బహు మతి, మార్కెటింగ్ విభాగంలో మొదటి బహుమతి గెలుపొందారన్నారు. బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను అభినందించారు. ఎంబీఏ విద్యా ర్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎస్జీటీలకు ఓటు హక్కు కల్పించాలి

కల్లూరు: ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్జీటీ (సెకండరీ గ్రేడ్ టీచర్)లకు ఓటు హక్కు కల్పిం చాలని ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధుసూదనరెడ్డి, సేవలాల్ నాయక్, రఫీ కోరారు. ఈ మేరకు శుక్రవారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డిని క్యాంపు కార్యా లయంలో కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఎన్నో చట్టాలను మార్పు చేస్తోందని, ఎమ్మెల్సీ ఓటు హక్కు విషయంలో సవరణలు చేయకపో వడం విచారకరమన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందించండి



సచివాలయంలో రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీఓ నాగశేషాచలరెడ్డి

కల్లూరు: గ్రామ సచివాలయల ఉద్యోగులు ప్రజ లకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అం దించాలని ఎంపీడీఓ నాగశేషాచలరెడ్డి సూచిం చారు. ఆయన శుక్రవారం సల్కాపురం గ్రామ సచి వాలయం, అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించా లన్నారు. వాతావరణ మార్పుల వల్ల వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనం తరం సల్కాపురం, ఎ.గోకులపాడు గ్రామాల్లో జరు గుతున్న జాతీయ ఉపాధి హామీ పథకాలను పరిశీ లించారు. వేతనదారులతో దినసరి వేతనం ఎంత వస్తుందని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దే శించిన కొలతల ప్రకారం పని చేస్తే పూర్తి వేతనం వస్తుందన్నారు. ఎంత మంది కూలీలు పనులకు హాజరయ్యారని మస్టర్లను పరిశీలించారు. ఏపీ ఓలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

వైద్యులు విలువలు పాటించాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డాక్టర్ కె.చిట్టినరసమ్మ

కర్నూలు(హాస్పిటల్): ప్రతి వైద్యుడూ విలువ లతో కూడిన వైద్యం చేయాలని కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.చిట్టిన రసమ్మ సూచించారు. శుక్రవారం కర్నూలు మెడికల్ కాలేజీలోని న్యూ లెక్చరర్ గ్యాలరీలో ఇటీవల ఇంటర్న్‌షిప్ పూర్తి చేసుకున్న వైద్య విద్యార్థులకు విలువలతో కూడిన వైద్య వృత్తి గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. రోగుల పట్ల వైద్యులు గౌరవభావం చూపాల న్నారు. రోగులకు అందించిన వైద్యసేవలను రికార్డు చేయడం ఎంతో అవసరమని, ఇది అత్య వసర సమయాల్లో వైద్యులకు ఎంతో ఉపయోగప డుతుందని చెప్పారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంక టేశ్వర్లు మాట్లాడుతూ రోగికి వైద్యులు అందించే సేవల గురించి పూర్తిగా తెలియజేయాలన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో రోగి బంధువులకు వాస్తవ విష యాలు తెలియజేసి, వారి అనుమతితోనే తదుపరి చర్యలకు ముందుకు వెళ్లాలని సూచిం చారు. అనంతరం వైద్యవృత్తిలో విలువల గురిం చి మెడికల్ కౌన్సిల్ ఎథిక్స్ కమిటీ సభ్యులు, కార్డి యోథొరాసిక్ సర్జన్ డాక్టర్ సి.ప్రభాకర్‌రెడ్డి వివ రించారు. కేఎంసీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హరిచ రణ్, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

19న ఛత్రపతి శోభాయాత్ర

కర్నూలు కల్చరల్: బాల శివాజీ యూత్ ఆధ్వర్యం లో ఈ నెల 19వ తేదీన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను నిర్వహించనున్నట్లు నిర్వాహ కులు పేర్కొన్నారు. సాయంత్రం 4 గంటలకు బం డిమెట్ట అంబాభవానీ దేవాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. అక్క డినుంచి స్వామి వివేకానంద సర్కిల్ (రాజ్‌విహార్) వరకు ఛత్రపతి శివాజీ మహారాజ్ ప్రతిమతో శోభా యాత్ర ఉంటుందని పేర్కొన్నారు. హిందువులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

పెద్దాసుపత్రికి వీల్‌చైర్ల కేటాయింపు



ఉన్నతాధికారులు అందజేసిన వీల్ చైర్లతో ఆసుపత్రి అధికారులు

కర్నూలు (హాస్పిటల్): రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల దృష్ట్యా కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డీఆ ర్వోలు సంయుక్తంగా 25 వీల్‌చైర్లను కేటాయిం చారు. శుక్రవారం వీటిని ఆసుపత్రి సూపరింటెం డెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల సార్వత్రిక ఎన్నికల సందర్భంగా దివ్యాంగులు, వృద్ధుల కోసం ఉన్నతాధికారులు వీల్‌చైర్లను తెప్పించారన్నారు. ఇవి ప్రజలకు ఉపయోగ పడేలా ఆసుపత్రికి కేటాయించినట్లు తెలిపారు. వీటిలో 10 వీల్‌చైర్లను క్యాజువాలిటీ, న్యూ డయా గ్నొస్టిక్ విభాగానికి కేటాయించామన్నారు. ఇతర విభాగాలకు అవసరమైతే ఇండెంట్ తెప్పిం చుకుని అందజేయాలని ఆస్పత్రి అధికారులకు సూచించారు. సీఎస్‌ఆర్‌ఎంఓ డాక్టర్ బి.వెంక టేశ్వరరావు, ఎమర్జెన్సీ విభాగం హెచ్‌ఓడీ డాక్టర్ రామశివనాయక్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దుర్గా పూజ



కర్నూలు కల్చరల్: స్థానిక సూర్యనారాయణ స్వామి ఆలయంలో శుక్ర వారం మహాగౌరీ అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిగాయి. రాహుకాల, దుర్గా పూజ, లలితా సహస్రనామ పారాయణం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయం ట్రస్ట్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో మహా గౌరీ అమ్మవారు

దామోదరం సంజీవయ్యకు ఘన నివాళి



ఆర్‌యూలో నివాళులర్పిస్తున్న ఇన్‌చార్జ్ వీసీ ఎన్‌టీకే నాయక్ తదితరులు



దామోదరం సంజీవయ్య చిత్ర పటానికి నివాళుల ర్పిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

కర్నూలు కల్చరల్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కలె క్టర్ కార్యాలయంలో సంజీవయ్య చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పూలమాల వేసి నివాళులర్పించారు. రాయలసీమ యూనివర్సిటీలో జరిగిన వేడు కల్లో వర్సిటీ ఇన్‌చార్జ్ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎన్.టి.కె.నాయక్, రిజి స్ట్రార్ డాక్టర్ విజయకుమార్ నాయుడు తదితరులు సంజీ వయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వీసీ మాట్లాడుతూ అతి చిన్న వయస్సులోనే ముఖ్యమం త్రి అయిన దళిత నాయ కుడు సంజీవయ్య అన్నారు. ఆయన కేంద్ర, రాష్ట్ర మం త్రిగా పదవులు చేపట్టి ఆదర్శం గా నిలిచారన్నారు. అభ్యుదయ భావాలు కలి గిన నిడారంబర వ్యక్తి అన్నారు. ఇంతటి మహా నాయకుడు జిల్లాకు చెందిన వారు కావడం గర్వకారణమని కొనియాడారు.

కర్నూలు (టౌన్): స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో దామోదరం సంజీవయ్య చిత్రపటానికి అధికా రులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నగరపాలక సంస్థ అద నపు కమిషనర్ ఆర్‌జీవీ క్రిష్ణ, మేనే జర్ చిన్నరాముడు, ఎస్‌ఈ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు(అర్బన్): స్థానిక జెడ్పీలోని మినీ సమావేశ భవనంలో దామోదరం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జెడ్పీ సీఈఓ నాసరరెడ్డి, పరిపాలనాధికారులు మురళీమోహన్‌రెడ్డి, సరస్వతమ్మ, నాగేంద్రప్రసాద్, జితేంద్రతో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న జెడ్పీ సీఈఓ, ఉద్యోగులు



నివాళులర్పిస్తున్న నగరపాలక సంస్థ అధికారులు, ఉద్యోగులు

పారామెడికల్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలి



వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ ఏఓ అరుణకు వినతి పత్రం ఇస్తున్న ఏఐవైఎఫ్, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు

కర్నూలు(హాస్పిటల్): జిల్లా వ్యాప్తంగా పారామె డికల్, నర్సింగ్ కాలేజీ యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, వాటిని అరికట్టి తగిన చర్యలు తీసుకో వాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ ఏఓ అరుణకు ఏఐవైఎఫ్, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు శుక్ర వారం వినతి పత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ పారామెడికల్, నర్సింగ్ కాలేజీ యాజమాన్యాలు కన్వీనర్ కోటా ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హులైన విద్యార్థుల నుంచి కూడా ఫీజు కట్టాలని బలవంతం చేయడమే గాకుం డా ఫీజు చెల్లిస్తేనే పరీక్షలు రాసేందుకు అనుమతిస్తా మంటూ వేధిస్తున్నారని వాపోయారు. ప్రభుత్వం నిర్ణయించిన పరీక్ష ఫీజు వందల్లో ఉంటే యాజమా న్యాలు రూ.వేలల్లో వసూలు చేస్తున్నాయని ఆరోపిం చారు. దీనిపై ప్రశ్నిస్తే తమ చేతిలో ఇంటర్నల్ మార్కులు ఉంటాయన్న సంగతి మరిచిపోవద్దని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ఇలాంటి యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సోమన్న, ఎస్.షాబీర్‌బాషా, జిల్లా సహాయ కార్యదర్శి శరత్‌కు మార్, నగర అధ్యక్షులు అభి తదితరులు ఉన్నారు.

ఉపాధి కూలి వెంటనే చెల్లించాలి

కర్నూలు న్యూసిటీ: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కారి్మకులకు వెంటనే వేతనాలు చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సీఆర్ భవ న్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఉపాధి లేక పేద ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారన్నారు. వలసల నివారణకు జిల్లాలో ఉపాధి పనులు కల్పించడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపిం చారు. 45 రోజులుగా పనిచేస్తున్నా కూలీలకు వేతనాలు చెల్లించక పోవడం సిగ్గుచేటన్నారు. జిల్లావ్యాప్తంగా రూ.22 కోట్ల బకాయిలు పేరుకుపోయి కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే నాయకులు, అధికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. బకాయి లను వెంటనే చెల్లించకపోతే కూలీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, నగర కార్యదర్శి బీసన్న తదితరులు పాల్గొన్నారు.